# అల్లాహ్ గురించి ఏ విషయాన్ని నిరాకరించుట విధిగా ఉంది

عَنْ وَالِدِ أَبِي الْمُلِيحِ ﷺ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: **(لَيْسَ لله شَرِيكٌ).**

73- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారని అబూ ములైహ్ తండ్రి ఉల్లేఖించారుః "**అల్లాహ్‌కు ఎవరూ సాటి లేరు**". (అబూ దావూద్ 3933. సహీహుల్ జామి).

*ఈ హదీసులో:*

ప్రవక్తలు మరియు ఆకాశ గ్రంథాలు హెచ్చరించిన దాని సారంశమే పై వాక్యం. అంటే అల్లాహ్ ఒక్కడూ, అద్వితీయుడు. ఆయనకు సాటి లేడు. "లాఇలాహ ఇల్లల్లాహ్" అర్థమే ఇది. ఆరాధనలకు అర్హుడు ఆయనే. ఉలూహియతులో అద్వితీయుడు ఆయనే. రుబూబియతులో అద్వితీయుడు ఆయనే. తన గుణగణాల్లో, నామ స్వరూపాల్లో అన్ని రకాల లోటుపాట్లకు అతీతుడు ఆయనే.

عَنْ ابْنِ عَبَّاسٍ ﵁ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: **(قَالَ اللهُ كَذَّبَنِي ابْنُ آدَمَ وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ وَشَتَمَنِي وَلَمْ يَكُنْ لَهُ ذَلِكَ فَأَمَّا تَكْذِيبُهُ إِيَّايَ فَزَعَمَ أَنِّي لَا أَقْدِرُ أَنْ أُعِيدَهُ كَمَا كَانَ وَأَمَّا شَتْمُهُ إِيَّايَ فَقَوْلُهُ لِي وَلَدٌ فَسُبْحَانِي أَنْ أَتَّخِذَ صَاحِبَةً أَوْ وَلَدًا).**

74- అల్లాహ్ ఇలా సెలవిచ్చాడని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలుపుతున్నట్లు అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: **"మానవుడు నన్ను తిరస్కరించాడు, అది అతనికి తగదు. నన్ను దూషించాడు, అదీ అతనికి తగదు. నేను అతన్ని తిరిగి జీవింపజేయలేనని భావించుట నన్ను తిరస్కరించినట్లు. నాకు సంతానం ఉందని భావించుట నన్ను దూషించినట్లు. నేను పరిశుద్ధుణ్ణి. భార్య సంతానాల అవసరం నాకు ఎంత మాత్రం లేదు.** (బుఖారి 4482).

*ఈ హదీసులో:*

తన దాసులపై అల్లాహ్ కారుణ్యం, సహనం అపారమైనవి. కష్టం కలిగించే మాటలు విని సహించువారిలో అల్లాహ్ కు మించినవారు ఎవరూ లేరు. అల్లాహ్ కు భార్య, సంతానం లేరు. ఆయన ఏకైకుడు,

అద్వితీయుడు, ఏ అవసరం లేనివాడు, ఎవరిని కనలేదు, ఎవరికి పుట్టలేదు, ఆయనకు సమానుడు, సాటిగలవాడు లేడు. విశ్వాసుడు, మానవుల నుండి కలిగే కష్టాలపై సహనం వహించాలి. సృష్టికర్త, పోషణకర్త అయిన మహోన్నతుడు, మహోపకారి, దూషణలకు గురి అవుతున్నప్పుడు అశక్తుడు, లోపభూయిష్టుడైన మానవుని మాటేమిటి?

عَنْ أَبِي مُوسَى ﵁ قَالَ: قَامَ فِينَا رَسُولُ الله ﷺ بِخَمْسِ كَلِمَاتٍ فَقَالَ: **(إِنَّ اللهَ عَزَّ وَجَلَّ لَا يَنَامُ وَلَا يَنْبَغِي لَهُ أَنْ يَنَامَ يَخْفِضُ الْقِسْطَ وَيَرْفَعُهُ يُرْفَعُ إِلَيْهِ عَمَلُ اللَّيْلِ قَبْلَ عَمَلِ النَّهَارِ وَعَمَلُ النَّهَارِ قَبْلَ عَمَلِ اللَّيْلِ حِجَابُهُ النُّورُ لَوْ كَشَفَهُ لَأَحْرَقَتْ سُبُحَاتُ وَجْهِهِ مَا انْتَهَى إِلَيْهِ بَصَرُهُ مِنْ خَلْقِهِ)**

75- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మా మధ్య నిలబడి ఐదు విషయాలు తెలిపారని అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"నిస్సందేహంగా అల్లాహ్ నిద్రపోడు. నిద్రపోవుట ఆయనకు తగదు. (త్రాసు ఆయన చేతులో ఉంది.) ఆయనే దాన్ని పైకి లేపుతాడు. క్రిందికి దించుతాడు. రాత్రి ఆచరణలు పగటి ఆచరణల కంటే ముందు ఆయన వైపుకు లేపబడతాయి. పగటి ఆచరణలు రాత్రి ఆచరణలకంటే ముందు ఆయన వైపుకు లేప- బడతాయి. ఆయనకు/ తెరలు కాంతివి. ఆయన దాన్ని తెరచా- డంటే ఆయన చూపు ఎంత వరకు వెళ్తుందో అంత దూరం వరకు ఆయన పవిత్ర ముఖ కాంతులు కాలేస్తాయి"**. (ముస్లిం 179).

### *ఈ హదీసులోః*

విశ్వ వ్యవస్థకు సంపూర్ణ ఆధారము అల్లాహ్ యే. ఆ నిత్యుడు, సజీవుడు సృష్టికి మూలాధారుడైన అల్లాహ్! నిదురపోడు, ఆయనకు కునుకు రాదు. నిద్ర ఒక లోపం. అల్లాహ్ ఈ లోపానికి అతీతుడు.

కాంతుల తెరలున్నవని దీని ద్వారా రుజువవుతుంది. త్రాసులు ఆయన వద్ద ఉన్నాయి. కోరిన వారికి వృద్ధి పరుస్తాడు. కోరిన వారికి తగ్గిస్తాడు. ప్రతి రాత్రి మరియు పగల్లో ఆచరణలు ఆయన వద్దకు లేపబడతాయి (చేరుతాయి). ప్రతి దానికి రక్షకుడు ఆయనే. ﴾**యథార్థమేమిటంటే ఆకాశాలను, భూమిని (తమ స్థానాల నుండి) తొలిగిపోకుండా ఆపి ఉంచినవాడు అల్లాహ్‌యే. ఒకవేళ అవి తొలగిపోతే, అల్లాహ్ తరువాత వాటిని నిలిపి ఉంచేవాడు మరొకడెవడూ లేడు. నిస్సందేహంగా అల్లాహ్ సహనశీలుడు, క్షమించేవాడు**﴿. (35: 41). అల్లాహ్ స్వయంగా తన గురించి మరియు ప్రవక్త అల్లాహ్ గురించి తెలిపిన గుణగణాలను తు.చ. తప్పకుండా ఏ మాత్రం 'తహ్‌రీఫ్', 'తత్‌తీల్', 'తక్‌యీఫ్', 'తమ్‌సీల్ లేకుండా నమ్మాలి.